# AIIMS Bibinagar commemorates “Azadi Ka Amrit Mahotsav” by launching Fit India Freedom Run

## ఉత్సాహంగా 3కె రన్

బీబీనగర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం బీబీనగర్ ఎయిమ్స్‌లో 'ఆజాద్ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 3కే రన్‌ను ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా జెండా ఊపి ప్రారంభించారు. వైద్యులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎయిమ్స్ ఆసుపత్రిలో 'అవయవదాన ప్రాముఖ్యం'పై విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. చక్కటి ప్రజెంటేషన్ ఇచ్చిన పలువురి విద్యార్థులను డైరెక్టర్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ అనంతరావు, డీఎన్ రాహుల్‌నారంగ్, పర్యవేక్షకుడు నీరజ్‌అగర్వాల్, డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.



**బీబీనగర్‌లో జెండా ఊపి 3కె రన్‌ను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, తదితరులు**

Source: Eenadu Dated: 14-08-2021